# <u>పత్రికా ప్రకటన</u>

తేది:21.01.2023

సౌత్ ఆఫ్రికాలోని నైజీరియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ అగ్రికల్చర్ రీసెర్చర్‌గా పనిచేస్తున్న డా.లవకుమార్ శనివారం ద్రావిడ విశ్వవిద్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా బయోటెక్నాలజీ విభాగం విభాగాధిపతి డా.మస్తాన్ ఆధ్వర్యంలో వర్శిటీలోని ఎమెనో భవనంలో బయోటెక్నాలజీ, జువాలజీ, మైక్రోబయాలజీ, విద్యార్థులకు ఆయనతో ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.లవకుమార్ విద్యార్థులకు వైరస్ల యొక్క ప్రభావము మొక్కలపైన, జంతువల మీద మరియు మనుషుల మీద ఎలా ఉంటుందో వివరించారు. అదేవిధంగా వాటిలో కలిగే నష్టాలు, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలపై ఆయన విద్యార్థులకు వివరించారు. డా.లవకుమార్ సుమారు 70 దేశాలలో తన ఉపన్యాసాలను ఇచ్చారని.. ఇలాంటి రీసెర్చర్ మన విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఉపన్యాసం ఇవ్వడం సంతోషంగా ఉందని వర్శిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు అన్నారు. ఇలాంటి వారి ఉపన్యాసాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా.బి.శ్రీనివాస్, డా.డి.శ్రీప్రియ తదితరులు పాల్గొన్నారు.

**- డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**











